1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | ఏప్రిల్ 13 , 2024 | www.navatelangana.com

చలివేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ- నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామ స్టేజీ వద్ద ఎస్‌విఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఫౌండేషన్ చైర్మెన్ సందినేని వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రగడపు నవీన్ రావు, నాయకులు బచుపల్లి లింగారావు, బచుపల్లి పాండరావు, బచుపల్లి ప్రభాకర్ రావు, కందికంటి పెదమతర వెంకన్న, కందికంటి సదల మేదరి వెంకన్న, కందికంటి యాదగిరి, ఈశ్వర చారి, కందికంటి నగేష్, మహేష్, కృష్ణ, తిరుమలేష్, మాచర్ల శివాజీ పాల్గొన్నారు.

ఉప్పమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

ప్రముఖ వ్యాపారి వీర్లపాటి నరసింహారావు మాతృమూర్తి వీర్లపాటి ఉప్పమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



అమరవీరుల ఆశయ స్ఫూర్తితో...
వర్గ పోరాటాలు చేయాలి

- మూడవత్ బిక్షా నాయక్ 45 వ వర్ధంతి సభలో మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అమరవీరుల ఆశయ స్ఫూర్తితో వర్గ పోరాటాలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రకాష్‌నగర్‌లో మూడవత్ బిక్షానాయక్ 45వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేదవారికి ఇండ్లు కావాలని ఇండ్ల పోరాటాలు, భూమి కావాలని భూ పోరాటాలు నిర్వహించి ఆ పోరాటంలోనే భూస్వామ్య గుండాల చేతిలో ఆశువులు భాసినారని తెలిపారు. బిక్షా నాయక్ ఆశయస్ఫూర్తితో వర్గ పోరాటాలు నిర్వహించాలని కోరారు. ప్రస్తుత రాజకీయాలను ఎప్పటికప్పుడు అర్థం చేసుకొని ప్రజలకు వివరించి ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర,జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, బావండ్ల పాండు,మల్లు గౌతమ రెడ్డి,తిరుపతి రామూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, సీనియర్ నాయకులు పాపానాయక్, సత్యనారాయణ, గాదే పద్మమ్మ, పిల్లుట్ల సైదులు, దేశిరం నాయక్, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన,రామారావు, కోడిరెక్క మల్లయ్య కుటుంబ సభ్యులు సాంబ నాయక్, రాము, అంబాలి తదితరులు పాల్గొన్నారు.

గొప్ప చిత్రకారుడు ,నటుడు
సుదర్శన్‌ను కోల్పోవడం బాధాకరం

- ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



దాసి సుదర్శన్ ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ గొప్ప చిత్రకారుడుగా, నటుడుగా అత్యంత ప్రజ్ఞాశీలిగా పేరుగావించడం కొంతమందికే సాధ్యమవుతుందని మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలోని వాసవి భవన్లో సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన దాసి సుదర్శన్ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ఒకే వ్యక్తి జర్నలిస్టుగా ఉపాధ్యాయుడిగా చిత్రకారుడుగా నటుడుగా రాణించడం దాసి సినిమాకు కాస్ట్యూమ్ డిజైనర్‌గా జాతీయస్థాయి నంది అవార్డు రావడం మిర్యాలగూడ కు గర్వకారణమన్నారు. దాసి సుదర్శన్ సహచరిణి స్వతంత్రకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. దాసి, కొమరం భీమ్ పేమ్, నటుడు భూపాల్ మాట్లాడుతూ దాసి సుదర్శన్ కు ఆ రోజుల్లోనే జాతీయ స్థాయి అవార్డు రావడం మనందరికీ గర్వకారణమన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ సమాజం కోసం పరితపించే వ్యక్తులు కొద్దిమంది మాత్రమే ఉంటారని, అటువంటి వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విరాటపర్వం దర్శకులు వేణు ఉడుగుల, మట్టి మనిషి పాండురంగారావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు డిటిహెచ్ సోమయ్య ,బీసం రామయ్య,జ్వాలా గణేష్, ఉదయ, కిరణ్మయి, బిక్షమయ్య, జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి, కొండల్ రెడ్డి కార్టూనిస్ట్ శంకర్, నర్సిం, వెంకటేష్ చిత్రకారుడు విజయ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడిన నాయకుడు వేముల నాగయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నిరంతరం పేదలు కష్టజీవుల పక్షాన పోరాడిన నాయకుడు వేముల నాగయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో వేముల నాగయ్య 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కనగల్లు మండల కేంద్రంలో యువజన నాయకుడి రాజకీయ జీవితం ప్రారంభించి మరణించేంతవరకు నికరమైన కమ్యూనిస్టుగా పేదల, మధ్యతరగతి, వృత్తిదారుల హక్కుల కోసం పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కనగల్లు మండలంలో పేదలకు భూ పంపిణీ, వ్యవసాయ కార్మికులకు కూలి రేట్ల పెంపుదల కోసం పోరాటాలు నిర్వహించారని అన్నారు. నలగొండ నియోజకవర్గంలో సాగునీరు, తాగునీరు కోసం ఎస్ ఎల్ బీసీ సాధన కోసం జరిగిన పోరాటంలో ఆయన కృషి గర్వించదగినదన్నారు. కలుగీత కార్మిక సంఘాల బలోపేతం కోసం గ్రామ గ్రామాన సంఘాలు ఏర్పాటు చేసి హక్కులు సాధించి పెట్టారన్నారు. ఎంపీటీసీగా మండల వ్యాప్తంగా అధికారులతో సమన్వయం చేస్తూ గ్రామాల అభివృద్ధికి ,సంక్షేమానికి ఎంతో కృషి చేశారని అన్నారు. నేడు పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున,చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా సీనియర్ నాయకులు పామునగుండ్ల అచ్చాలు, జిల్లా కమిటీ సభ్యులు గంజిమురళీధర్, దండెంపల్లి సత్తయ్య, పుచ్చుకాయల నర్సిరెడ్డి , గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు రవీందర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి, నాయకులు, అవురేషు మారయ్య,కల్లూరి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) మండల జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-మునుగోడు

నేడు మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించనున్న ఆ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి మిర్యాల భరత్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి , జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే పాలమెంటు ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.

తిరునగర్ గంగాధర్ సేవలు మరువలేనివి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



తిరునగర్ గంగాధర్ సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. గంగాధర్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక రౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ కు గంగాధర్ చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు రోశయ్య, ఉబ్బపల్లి మధుసూధన్ రావు, సలీం, బంటు శ్రీనివాస్, ఉదయ భాస్కర్, లింగా రెడ్డి, మామిడాల యల్లమ్మ, కునాల గోపాలకృష్ణ,ఖాదర్, గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్ ఆశయసాధనకు కృషి చేయాలి

తిరునగర్ గంగాధర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి కోరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరునగర్ గంగాధర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన కార్యకర్తలకు అండగా ఉండి వారి రాజకీయ భవిష్యత్తుకు పునాదులు వేసే వారిని చెప్పారు.గంగాధర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు మిర్యాలగూడ పట్టణ వర్కింగ్ కౌన్సిలర్ పొదిలి వెంకన్న, కౌన్సిలర్ చెల్లా వెంకన్న , బంటు లక్ష్మీనారాయణపాల్గొన్నారు.



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో
వృద్ధులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నకిరేకల్ లయన్స్ క్లబ్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి బిక్షపతి గౌడ్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ జిల్లా కుశలవ మాట్లాడుతూ పూలే దంపతులు సమాజంలో కుల వివక్ష, అన్యాయాలను రూపుమాపడానికి తమ జీవితాలను అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొంగరి సురేష్, కార్యదర్శి బెల్లీ జానీ, గౌతమి పాఠశాల ఉపాధ్యాయ బృందం, బీసీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్దతు ధర చెల్లించకుంటే మిల్లర్లపై కఠిన చర్యలు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఐకేపీ, సొసైటీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయు రైస్ మిల్లర్లు ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు తప్పక చేయాలని అలాకాకుండా ప్రభుత్వ మద్దతు ధరకు తక్కువ చెల్లించిన రైతులు పండించిన ధాన్యంలో ఎక్కువ తేమ,తాలు పేరిట తరుగులు విధిస్తూ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ చందనా దీప్తి శుక్రవారం హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత ఎగుమతి దిగుమతులు అలసత్వం చేయవద్దు. వేసవి నేపథ్యంలో అవసరమైతే ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలి. మిల్లుల వద్ద దిగుమతి చేసుకోకుండా కాలయాపన చేయరాదని, మిల్లు యజమానులు తూకం తక్కువగా వచ్చిందని మరోసారి తరుగు పేరిట మిల్లుల వద్ద ధాన్యం తరుగు ఇస్తేనే లారీ నుండి దిగుమతి చేసుకుంటామని ఇబ్బందులు పెట్టరాదని హెచ్చరించారు. కొనుగోలు దారులు తూకంలో మోసం గానీ, తేమం, తాలం, పేరిట కింటాల్ కి కొంత తరుగు అని చేస్తే మా వాట్స్ అప్ నెంబర్ 8712670164 సమాచారం తెలిపితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లా రైతులకు విజ్ఞప్తి ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ఎవరైన ప్రభుత్వ గుర్తింపు ఉన్న కేంద్రాల వద్ద మాత్రమే ధాన్యం విక్రయించాలి,కమిషన్ దారులు, ఏజెంట్లు అనే దళారులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు.



ఎవరైనా తప్పుడు అఫిడవిట్‌ను సమరిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం చర్యలు

పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం రాజకీయ పార్టీలు అభ్యర్థులు, ఎవరైనా తప్పుడు అఫిడవిట్ ను సమర్పించడం లేదా అభ్యర్థి సమర్పించిన అఫిడవిట్ లో కొంత సమాచారాన్ని దాచిపెట్టి అఫిడవిట్‌ను సమర్పించడం నేరంగా భావిస్తామని ఎస్పీ చందనా దీప్తి శుక్రవారం తెలిపారు. కాబట్టి ఎవరైన అభ్యర్థి నామినేషన్ పత్రాలు సమర్పించే ముందు సరియైన ఆధారాలతో అపిడివిట్ ను సమర్పించాలని పేర్కొన్నారు.ఉల్లంఘనలు అతిక్రమిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ఐపీసీ సెక్షన్స్ 420, 468, 471, 120(బీ), ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 125 (ఏ), ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేయనున్నట్టు పేర్కొన్నారు.



వాహన తనిఖీల్లో నగదు పట్టివేత

నవతెలంగాణ-చండూరు

పార్లమెంట్ ఎలెక్షన్ 2024 లో బాగంగా మున్సిపల్ పరిధిలోని అంగడిపేట గ్రామం శివారులో బి ఆర్ సి ఫంక్షన్‌హాల్ వద్ద వాహనాలు తనికి చేస్తుండగా చండూర్ నుండి బంగారిగడ్డ గ్రామం వైపు వెళ్తున్న వాహనాలను తనికి చేయగా వాహనం డ్రైవరులు అయిన వీరమల్ల సాయి కుమార్ వద్ద రూ.60,000 ఆడేపూ మహేశ్ వద్ద రూ.70,000 ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తునందున అట్టి డబ్బులను పోలీసు సిబ్బంది సీజ్ చేసి డబ్బులను తదుపరి విచారణ గురుంచి జిల్లా ట్రెజరీ ఆఫీసు నందు భద్రపరిచినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

కుక్కకాటుకు గురై...
రెబీస్ వ్యాధితో యువకుడు మృతి

- కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డీ నేటర్‌గా పని చేస్తున్న నరేందర్
- నివాళులర్పించిన జానారెడ్డి, కన్నీరు పెట్టిన ఎమ్మెల్యే జయవీర్

నవతెలంగాణ-పెద్దవూర



కుక్కకాటుకు గురై రెబీస్‌వ్యాధిబారిన పడి యువకుడు మృతిచెందిన సంఘటన నల్గొండ జిల్లా పెద్దవూర మండలం బసిరెడ్డి పల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. బసిరెడ్డిగ్రామానికి చెందిన తుడుం నరేందర్ (30) కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డీ నేటరుగా పనిచేస్తున్నారు. ఏడు నెలల క్రితం బసిరెడ్డిపల్లి గ్రామంలో తన ఇంటినుంచి నడచుకుంటూ వెళుతుండగా కుక్క దాడి చేసి గాయపరిచింది. ఈ ఘటనలో నరేందర్ కాలుకు కుక్క కాలి గొర్లు గీరుకొని చిన్న గాయమైంది. ఈ గాయాన్ని అశ్రద్ధ చేయడంతో ఏడు నెలల తరువాత అతనికి రేబిస్ వ్యాధి వచ్చింది. ఉగాది పండుగ రోజు స్నానం చేసేందుకు బాత్రూంలోకి వెళ్లి ఒంటిపై నీళ్ల పోసుకోగా కరెంటు షాక్ తగిలినట్లుగా ఒకేసారి వణుకుతూ భయంతో ఇంట్లోకి వచ్చాడు. గమనించిన కుటుంభ సభ్యులు నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు. అక్కడ పరిశీలించిన డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్ తీసుకెళ్లాలని తెలిపారు. ప్రథమచికిత్స అందించిన స్థానిక వైద్య సిబ్బంది హైదరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. నరేందర్‌కు కుక్క కరవడం తో పిచ్చి పిచ్చి గా ప్రవర్తిస్తున్నారని డాక్టర్లు తెలిపారు. మందులు వాడుతూ ఈ క్రమంలో గురువారం రాత్రి 12 గంటల సమయంలో వాంతులు కావడం,పరిస్థితి విషమించి నరేందర్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. సౌమ్యుడైన నరేందర్ చనిపోవడం బాధాకరమని బాధిత కుటుంబానికి ఎంఎల్ఏ ఆర్థిక భరోసా కల్పించాలని స్థానికులు కోరారు. గ్రామం లో కుక్కలు చిన్నారులను, యువకులను, మహిళలను వెంబడించి గాయాలు చేస్తున్నాయని వాటి బాధ నుంచి విముక్తి కలిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నరేందర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం : మాజీ మంత్రి జానారెడ్డి



కుక్క కాటుతో మృతి చెందిన తుడుం నరేందర్ కుటుంబాన్ని అన్నివిధాలుగగా ఆదుకుంటామని మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి రఘు వీర్ రెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం నరేందర్ భౌతిక కాయానికి పూల మాలవేసి కుటుంభ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. నరేందర్ మృతి కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటని, కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డీ నేటర్‌గా పనిచేస్తూ పార్టీకీ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నరేందర్ మృతితో ఎమ్మెల్యే జయవీర్ బాధతో కన్నీరు పెట్టారు. నివాళులర్పించిన వారిలో జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మాజి ఎంపీపి రామావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పిఏసీఎస్ ఛైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు బిక్షం, నాయకులు సైదయ్య బాబు, సంతోష్, మాజీ సర్పంచులు సుంకి రెడ్డి సంజీవ రెడ్డి, రావుల శ్రీనివాస్, కట్టెబోయిన రామ లింగయ్య,నడ్డి ఆంజనేయులు, కోట అంజి ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డీసీఎస్ఓ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, సీరియల్ ప్రకారంగా వడ్లు కొనుగోలు చేయాలని, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని వర్షాలు కురిసే సందర్భం ఉన్నందువలన వాటితో కొనుగోలు చేసినటువంటి ధాన్యాన్ని కప్పి ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసినట్టు ధాన్యాన్ని ప్రతిరోజు ట్యాగ్ చేయబడినటువంటి మిల్లుకు పంపించాలని , కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 370 సెంటర్ల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 8809 మంది రైతుల వద్ద నుంచి 63500 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు పంపినట్టు తెలిపారు. రూ. 12 కోట్లా 66 లక్షల డబ్బులను రైతుల అకౌంట్లో నేరుగా చేసినట్టు తెలిపారు.





బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మహేందర్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని మాధవ ఎడవల్లి గ్రామానికి చెందిన అందోజు మహేందర్ బీసీ యువజన సంఘం రాష్ట్రకార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య. మహేందర్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ యువజన సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన గుజ్జ కృష్ణ, ఆర్ కృష్ణయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-చండూరు

పది రోజుల క్రితం అంగడిపేట గ్రామానికి చెందిన చేరుపల్లి శివాజీ బైక్ పై వెళ్తుండగా తన సామ్ సాంగ్ ఫోన్‌ని పోగొట్టుకొని ఇటీవల స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎంక్వయిరీ చేసి ఫోన్ ట్రేస్ చేసి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం బాధితునికి పోలీసులు మొబైలు అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు శివాజీ ఎస్సై సురేష్‌కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపాడు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | ఏప్రిల్ 13, 2024 | www.navatelangana.com

ఆటో డ్రైవర్ మృతి



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ఇటీవల సూర్యాపేటలో అర్వపల్లి మండలం కాసర్లపాడు గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ కంప సాటి మహేష్ (30) ఆటో లారీని ఢీ కొన్న ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇరువురు చికిత్స పొందుతూ చనిపోయారు. మృతితో ప్రమాదంలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. గ్రామంలో మహేష్ మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి.

రైస్ మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రైస్ మిల్లును శుక్రవారం జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ బియ్యాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందించాలని ఆదేశించారు. అనంతరం బరాఖత్ గూడెంలోని జెడ్పి హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మరియు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్‌డిఓ సూర్యనారాయణ, మండల తాహశీల్దారు వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన దయాల్, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ రాధారెడ్డి, రామారావు పాల్గొన్నారు.

బస్తాకు కిలోన్నర దోపిడీ..!

- 75కేజీలు జోకాల్సిన బస్తా.. 77 కేజీలు జోకుతున్న వైనం
- గతంలో తాలు, మట్టిపెల్లల పేరుతో కోతలు
- ప్రస్తుతం తాలు ఏమీ లేకున్నా కోతలు కొనసాగిస్తున్న కొనుగోలుదారులు
- ఎకరాకు వెయ్యి రూపాయలు నష్టపోతున్న రైతులు



నవతెలంగాణ-మునగాల

తారం పేరుతో వ్యాపారులు వరి రైతుల నుండి బహాటంగా కిలోల దోపిడీ చేస్తున్నారు. గత నాల్గు దశాబ్దాలుగా ఈ కిలోల దోపిడీ కొనసాగుతున్నా పట్టించుకునే దిక్కేలేదు. గ్రామీణ ప్రాంతాల్లో దళారీ వ్యాపారులు మిల్లర్లు అయినకాడికి రైతుల నెత్తిమీద చేతులు పెడుతున్నారు. వాస్తవంగా ప్రతి బస్తాకు75 కిలోల ధాన్యం సేకరించాలి. అయితే వ్యాపారులు మాత్రం 77 నుంచి 77.5కిలోలు కాంటా వేసుకుంటున్నారు. యిందులో కిలో గోనె సంచి కింద తీసుకుంటారు. మరో కిలోన్నర మాత్రం ధాన్యంలో మట్టి ఇసుక, రాయి, తాలు, దుమ్ము వంటి సాకులు చూపి దోచుకుంటున్నారు. ప్రస్తుతం రైతాంగం పండిస్తున్న వరి పంట మంచి నాణ్యత కలిగి వుంటుంది.గత కొంత కాలంగా రైతులు యంత్రాలతోనే వరి పొలాలను కోయిస్తున్నారు. చేతి కొచ్చిన వడ్ల రాసులను నేలమీద ఆరబెట్ట కుండా ప్లాస్టిక్ పట్టాలు వేసి మట్టి రాకుండా ఆరబోస్తున్నారు. ఈ క్రమంలో ధాన్యంలో రవ్వంతైనా ఇసుక మట్టి వచ్చే అవకాశం లేదు. అయినా సరే వ్యాపారులు మాత్రం ఆ కిలోల దోపిడీని మాత్రం వదులుకోవటంలేదు. రైతులు నోరుమెదప కుండా చేసేది ఏమిలేక కిలోన్నర ధాన్యం వ్యాపారులకు పుక్కడగా ఇచ్చి తమ పంటలను అమ్ముకుంటున్నారు. కిలోన్నర వడ్లంటే వినటానికి సింపుల్ గానే వున్నప్పటికీ ఒక ఎకరం పంట అమ్మితే రైతు వెయ్యి రూపాయల వరకు నష్టపోతున్నాడు. ఇలా ప్రతి ఎకరానికి వెయ్యి రూపాయల వంతున 10ఎకరాలు భూమి కలిగిన రైతు పది వేల వరకు దండగ పాలౌతున్నాడు. ఇలా ఏడాది రెండేళ్ళు కాదు సంవత్సరాల తరబడి వేలకు వేలు రైతు తూకంలో మోసపోతున్నారు. అయినా ఈ విషయంలో వ్యాపారులను కనీసం ప్రశ్నించే దిక్కేలేకుండా పోయిందని రైతు లు ఆరోపిస్తున్నారు. దీంతో ఈ కిలోల దోపిడి మిల్లర్లకు జిరో వ్యాపారులకు ఒక హక్కుగా మారింది. బస్తా ధాన్యం అంటే 75కిలోలు కాదు 77.5 అనే అనే విధంగా వ్యాపారులు ముద్ర వేశారు. అనధికార దోపిడే రాను రాను అధికార దోపిడిగా మారింది. ఈ కిలోల దోపిడీ విధానం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొన సాగుతున్నట్లు తెల్సింది. ముఖ్యంగా ఆయకట్టు ప్రాంతాల్లో ఈ వ్యాపారం యధేచ్ఛగా కొనసాగుతోంది. ఏనాడైనా సంబందిత అధికారులు కాంటాల వైపు కన్నెతైనా చూసిన దాఖలాలు లేవని రైతులు మొత్తుకుంటున్నారు. కిలోల దోపిడి అరికట్టి అక్రమ వ్యాపారులుపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సీపీఐ(ఎం)కు ఓటేయండి

- జహంగీర్‌ని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపు



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

భువనగిరి పార్లమెంటుకు పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) ఓటుతో పాటు నోటు ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. పోరాడి పార్టీకి ప్రజలందరూ ఓటుతో పాటు నోటు ఇచ్చి ఆదరించాలని కోరారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో ఉన్న నియోజకవర్గాలలో సీపీఐ(ఎం) గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన ప్రాంతమన్నారు. రానున్న ఎన్నికల్లోకచ్చితంగా భువనగిరి గడ్డపై ఎర్ర జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ భువనగిరి పార్లమెంటు సరిహద్దులు తెలుసా అని ప్రశ్నించారు. వీరు ఏనాడు ప్రజా సమస్యలపై పోరాటం చేయ లేదన్నారు. ఈ ఎన్నికల్లో మతోన్మాద విధానాలు అనుసరిస్తున్న బీజేపీని ఓడించాలన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని అలాంటి వ్యక్తికి ఓటు అడిగే నైతిక అర్హత లేదన్నారు. చొక్కాలు మార్చినట్టు పార్టీలు మార్చే వారిని ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ 35 ఏండ్లుగా ప్రజా ఉద్యమాలలో ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నారన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి గెలవడం మూలంగా ప్రజా సమస్యలపై పార్లమెంట్లో గొంతెత్తి మాట్లాడి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసేసత్తా జహంగీర్‌కు మాత్రమే ఉందన్నారు. అవకాశవాదులను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి, మండల కార్యదర్శి వజ్జా శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, మండల కమిటీ సభ్యులు కొప్పు సరోజ, సిగ వెంకన్న, కొమ్ము విజయకుమార్, సిగ శీను, సిగ శ్రీకాంత్, వినయ్ కుమార్, పగిడిమర్రి శేఖర్, దేవరకొండ బాలయ్య, పగిడిమర్రి జాను,బూర్గుల ఎల్లమ్మ, పాల్గొన్నారు.

తాగునీటిని పొదుపుగా వాడాలి

- మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అన్ని చర్యలు
- సోమవారం ఉదయం నుండి యథావిధి తాగునీటి సరఫరా
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

అవంతిపురం నుండి ఇమాంపేట ప్లాంట్ కు వచ్చే మిషన్ భగీరథ వాటర్ పంపింగ్ మెయిన్ ఎం ఎస్ 1200 ఎం ఎం పైపులైన్ గరిడేపల్లి వద్ద లీకేజీ కారణంగా 95 ఎం ఎల్ డి ఇమాంపేట నీటి శుద్ధి కేంద్రం ను నేటి నుండి షట్ డౌన్ తీసుకోవడం (మరమ్మత్తులు చేయడం కోసం) జరుగుతుందని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లాంట్ పరిధిలోని సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీలు అలాగే సంబంధిత మండలాలైన చిలుకూరు లోని (19) గ్రామాలు, కోదాడ(24), అనంతగిరి(24), మునగాల(32), నడిగూడెం(17), పెన్ పహాడ్(52) అలాగే సూర్యాపేట పరిధిలోని 15 గ్రామీణ ఆవాసాలు లాల్య తండా, ఇమాంపేట, రూప్లా తండా, కేటీ అన్నారం, జంగలవారి గూడెం కాసరాబాదు, వెదురువానిగూడెం, జాటోత్ తండా, కేసారం, రాముల తండా, మిట్ట గూడెం, ముత్యాలమ్మ గూడెం, టి కే పహాడ్, బిల్య తండా, రతన్ బోజ్యా తండా , 4 విలీన ఆవాసాలు దాసాయి గూడెం, దున్నవారిగూడెం, కుప్పిరెడ్డిగూడెం, కుసుమ వారి గూడెం లకు మిషన్ భగీరథ తాగు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 15న సోమవారం ఉదయం పునరుద్ధరించబడుతుందని ఆయా మున్సిపాలిటీలు, గ్రామాల ప్రజలు సహకరించాలనికోరారు. ఇప్పటికే ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులకు గాను 12 వార్డులకు నీటి ఇబ్బంది ఉంటుందని, అలాగే సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులకు గాను 38 వార్డులలో నీటి ఇబ్బంది ఉంటుందని వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని సరఫరా జరుగుతుందని తెలిపారు. నీటి ఇబ్బందులు ఉంటే కోదాడ టెక్నీకల్ అధికారి రాజారెడ్డి నెం.8374454641 అలాగే సూర్యాపేట ఏ.ఈ వరుణ్ కుమార్ 6300202057 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఎన్నికలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చింతలపాలెం



మండల పరిధిలోని తమ్మరం గ్రామంలో ఎన్నికలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహనా సదస్సును కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారని ఎస్సై సైదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రజితారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. అదేవిధంగా సైబర్ క్రైం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా సైబర్ నేరాలు జరిగినట్లయితే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని, యువత డ్రగ్స్ అలవాటు పడకుండా ఉండేందుకు కుటుంబ సభ్యులు చొరవ తీసుకుని యువత డ్రగ్స్‌కి మత్తులో పడకుండా చూసుకోవాలన్నారు. అనంతరం తమ్మరం, నక్కగూడెం, కిష్టాపురం, పిక్లానాయక్ తండాలోని కీలక గ్రామాల్లో పోలీసు వారితో జెండా మార్చ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆయా గ్రామాల గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు ఉన్నారు.

జార్జిరెడ్డి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

జార్జి రెడ్డి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, జార్జిరెడ్డి, స్ఫూర్తితో మతోన్మాదాన్ని ఓడించడమే వారికి నిజమైన నివాళలని పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ కోరారు. జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో జార్జిరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రస్తుతం భారత లౌకిక వ్యవస్థకు, దేశ ప్రజల ఐక్యతకు కుల మతోన్మాద ఫాసిజం నికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. నూతన జాతీయ విద్య విధానం పేరుతో విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరించి, కార్పొరేట్ కరుణించి పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మార్చుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు రహీం, వంశీ, గణేష్, వేణు, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం

- ఒకరికి తీవ్ర గాయాలు
- ఇంటికి వెళ్తుండగా జరిగిన ప్రమాదం







నవతెలంగాణ-సూర్యాపేట

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతిచెందగా ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం అర్ధరాత్రి సూర్యాపేట - ఖమ్మం క్రాస్ రోడ్డు పై ఓవర్ బ్రిడ్జి పై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పట్టణంలోని పీఎస్ఆర్ సెంటర్‌కు చెందిన మహ్మద్ నవీద్ (25), కృష్ణా కాలనీకి చెందిన బంగారు ఆభరణాల వ్యాపారి వెన్న సతీష్ రెడ్డి, మాధవి దంపతుల చిన్న కుమారుడు నిఖిల్ రెడ్డి (26), జాకీర్ హుస్సేన్ నగర్ కు చెందిన గుండగాని రాకేశ్ అలియాస్ సన్నీ (25), జమ్మిగడ్డకు చెందిన సోమ గాని ఆదిత్య అలియాస్ చందు నలుగురు కలిసి కారులో జనగామ క్రాస్ రోడ్డు నుంచి గురు వారం అర్ధరాత్రి పీఎస్ఆర్ సెంటర్ వచ్చేందుకు హైటెక్ బస్టాండ్ వద్ద పై వంతెన ఎక్కారు. కారు నడుపుతున్న మహ్మద్ నవీద్ ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద గల ఫ్లై వోర్ పై విజయవాడకు వైపునకు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మహ్మద్ నవీద్, వెన్న నిఖిల్ రెడ్డి, గుండగాని రాకేశ్ లు అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన ఆదిత్యను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసు పత్రికి తరలించారు. ముందు సీట్లో కూర్చున్న నవీద్, నిఖిల్ మృత దేహాలు కారులో ఇరుక్కుపోయాయి. ఘటనా స్థలానికి డీఎస్పీ రవి, పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తోపాటు పోలీసులు చేరుకొని సుమారు గంటపాటు శ్రమించి క్రేన్ సహాయంతో మృతదేహాలను బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొద్ది రోజుల్లో న్యూజిలాండ్ వెళ్లాల్సి ఉన్న నవీద్ స్నేహితులకు రంజాన్ పర్వదినం సందర్భంగా విందును ఏర్పాటు చేశాడు. పార్టీ ముగించుకుని ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ మేరకు సూర్యాపేట ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ లో ఉంచిన ముగ్గురు యువకుల మృతదేహాలను ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సందర్శించారు. అనంతరం బాధితులను పరామర్శించి ఓదార్చారు. బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల రోధనలతో ఏరియా ఆసుపత్రిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేడు మండలంలో ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని డిస్కం ఏఈ వందిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని 33/11కేవీ దిర్శించర్ల సబ్ స్టేషన్ నుండి 11కేవీ దిర్శించర్ల ఫీడర్ , నేరేడు చర్ల పట్టణ రెండవ ఫీడర్ , 33/11కేవీ సబ్ స్టేషన్ ముకుందాపురం పరిధిలో 11కేవీ, దాచారం ఫీడర్,11కేవీ సోమారం ఫీడర్ ,33/11కేవీ, తెలగరామయ్య గూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11కేవీ, చిల్లేపల్లి ఫీడర్ కింద గల చెట్ల కొమ్మలను తొలగించేందుకు ఉదయం 8 గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

మానసిక వికలాంగుడు ఆత్మహత్య

నవతెలంగాణ-మద్దిరాల

మానసిక వికలాంగుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఆర్తి వెంకన్న,వెంకటమ్మ ల చిన్న కుమారుడు ఆర్తి ప్రభాకర్ కొన్నేండ్లుగా మానసిక వ్యాధి తో బాధప డుతున్నాడు. మూడు రోజుల క్రితం తమ వ్యవసాయ క్షేత్రం దగ్గర ఎవరు లేని సమయంలో వాడి పడేసిన పురుగుల మందు డబ్బాలో నీటిని పట్టుకొని తాగాడు. రెండు రోజుల తర్వాత అస్వస్థతకు గురై ఇంట్లో బాధపడుతుండగా తల్లి దండ్రులు విషయం అడిగి తెలుసుకున్నారు. వెంటనే చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతిచెందినట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-మద్దిరాల

భారీ మొత్తంలో రేషన్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధు నాయుడు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలం లోని చందుపట్ల గ్రామానికి చెందిన పులుసు లింగయ్య తన ఇంట్లో అక్రమంగా 20 క్వింటాల రేషన్ బియ్యం నిలువ ఉంచినట్లు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా రేషన్ బియ్యం పట్టుబడ్డాయని, సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ రవి కుమార్ గౌడ్ ఉన్నారు.

14న కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపును కోరుతూ ఈ నెల 14న మండలకేంద్రంలో కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సమావేశానికి పార్లమెంట్ ఇన్‌చార్జి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

న్యాయ శాస్త్రాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

- హైదరాబాద్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్

నవతెలంగాణ-తుంగతుర్తి



న్యాయవాదులు న్యాయ శాస్త్రాల పట్ల అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని హైదరాబాద్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో ఉన్న బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బార్ అసోసియేషన్ సభ్యులకు సెంట్రల్ గవర్నమెంట్ చేసిన(ఐపిసి. సిర్ పి సి. ఎవిడెన్స్ యాక్ట్) కు సంబంధించిన న్యాయ శాస్త్ర పుస్తకాలను సభ్యులకు అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ద్వారా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి సంక్షేమం ఇన్సూరెన్స్ 41-ఏ సి ర్ పి సి గురించి అడ్వకేట్ ప్రొటెక్షన్ గురించి బార్ కౌన్సిల్లో పోరాటం చేశానని తెలిపారు. అనంతరం తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తుంగతుర్తిలో కోర్టు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క బార్ కౌన్సిల్ మెంబర్ సందర్శించిన పాపాన పోలేదన్నారు. కానీ దుస్స జనార్ధన్ తుంగతుర్తి సందర్శించి న్యాయవాదులకు న్యాయ శాస్త్ర పుస్తకాలను అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయనను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి,కోశాధికారి బానోతు ప్రతాప్, వల్లపు అనిల్, నాగరాజు, సీనియర్ న్యాయవాదులు కుంభం రణధీర్, టి హరి చరణ్,జిలకర చంద్రమౌళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



రైతు సంఘ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో శుక్రవారం రైతు సంఘం ఆవిర్భవ దినో త్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు దేవరం వెం కటరెడ్డి సంఘం జెం డాను ఎగురవేసి మాట్లాడారు. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార కోసం పోరాటాలు చేసేది ఏఐకేఎస్ మాత్రమేనని తెలి పారు.1936 ఏప్రిల్ 11న వలస పాలనకు భూస్వామ్య పీడనకు వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తం గా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిం చిదని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డ వినోద్, కిన్నెర వెంకన్న కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సిరికొండ యాదగిరి, పాలబిందెల చిరంజీవి, సిరికొండ సురేష్, సిరికొండ వెంకటేశ్వర్లు, దాసరి అంజయ్య, తురక గురవయ్యపాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే అవార్డు మరింత బాధ్యతను పెంచింది


నవతెలంగాణ-తిరుమలగిరి



మహాత్మ జ్యోతిభా పూలే అవార్డు ఇవ్వడం తనకు మరింత బాధ్యతను పెంచిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పట్టణంలోని ఖైరతాబాద్ సర్కిల్ దగ్గర మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్లో ఈ నెల 11న సంఘసంస్కర్త మహాత్మా జ్యోతి బాపూలే 198వ జయంతి కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావుపూలే అవార్డును బీసీ సంక్షేమ శాఖ, రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మెన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌ల చేతుల మీదుగా అందుకున్నట్టు తెలిపారు. పోరాటాన్ని గుర్తించి నా ఎన్నికకు సహకరించిన, నాకు అవార్డు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,ఉత్సాహ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్ , బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారపరెడ్డి మృతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మండల పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జల నారపరెడ్డి శుక్రవారం ఉదయం మరణించారు. ఆయన భౌతిక కాయంపై ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగానీ నాగన్న గౌడ్ బెల్లంకొండ గురవయ్య చింతకాయల రాము, ధర్మారు వెంకటేశ్వర్లు సాంబయ్య పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. గ్రామ సర్పంచిగా జిల్లా గ్రంధా లయ సంస్థ చైర్మన్గా ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగయ్య మృతి

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల లింగయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి లింగయ్య మృతదేహం పై పార్టీ జెండా కప్పి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, జిల్లా నాయకులు పన్నాల మల్లారెడ్డి,నాయకులు ఇమ్మారెడ్డి రాజబహదూర్ రెడ్డి,జటంగి గణేష్ యాదవ్, గుండాల దేవలింగం, బండపల్లి సాగర్, కేశవాచారి, బత్తిని వెంకటేష్, శ్రీను, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపునకు ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి బిక్షపతి, సహాయ కార్యదర్శి రాగిర్ కృష్ణస్వామి, నాయకులు రేపాక ముత్యాలు, బందారపు ధనంజయ, వట్టిపల్లి చంద్రయ్య, బంగారపు వీరస్వామి వనగంటి స్వామి, చీర్క లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం మండల అధ్యక్షునిగా కృష్ణ



నవతెలంగాణ-రాజాపేట

బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా దూది వెంకటాపురం గ్రామానికి చెందిన మంగ కృష్ణను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా మంగ కృష్ణ మాట్లాడుతూ బీసీల సమగ్ర అభివృద్ధి కోసం గత రెండు దశాబ్దాలుగా నిర్విరామంగా పోరాటం చేస్తున్న బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానన్నారు.

కార్మిక పక్షపాతి జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-వలిగొండరూరల్

కార్మికుల కోసం, రైతుల కోసం, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే పేదల అభ్యర్థి ఎండి జహంగీర్‌ను ఈ పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కార్మికుల కూలీల పక్షాన పోరాడే జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మద్దతు ధర అందించలేకపోయారని, మరోకవైపు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి రైతులను కూలీలుగా కార్మికులుగా మార్చారన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ వాళ్లకు అప్పజెప్పి కార్మికులకు వారి సమస్యలపై పోరాడే హక్కును తొలగించారని విమర్శించారు. మరోకవైపు వామపక్షాల పోరాట ఫలితంగా 2006లో ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో తొలగించి వ్యవసాయ కూలీలకు పని దొరక్కుండా చేసే ప్రయత్నం బీజెపి పాలనలో జరుగుతుందని అందుకే ఎన్నికల్లో బీజెపిని ఓడించాలన్నారు. నిరంతరం కార్మికులు రైతులు కూలీల పక్షాన పోరాడుతూ పదవులతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లో ఉండే సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించడం ద్వారా పార్లమెంట్ వేదికగా కార్మికులు, రైతులు కూలీల పక్షాన పోరాటం నిర్వహిస్తాడని తెలిపారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో ఎంపీలుగా గెలిచిన ప్రజాప్రతినిధులు ఏమాత్రం ప్రజలకు అందుబాటులో లేరని వారి వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని ప్రజలకు అందుబాటులో ఉండే సీపీఐ(ఎం) అభ్యర్థిని ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పులిగిల్ల, నాయకులు దొడ్డి బిక్షపతి, వడ్డమాని వెంకటయ్య, వేముల అమరేందర్ బొడ్డు రాములు వేముల ముత్తయ్య, దొడ్డి యాదగిరి, వేముల నాగరాజు, వడ్డెమాని మధు, మంద విజయ్, వేముల జ్యోతిబస్, బుగ్గ ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన ఎన్నారై బృందం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని దీప్తి హోటల్లో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని యూకే, ఆస్ట్రేలియా ఎన్నారై బృందం మర్యాదపూర్వకంగా కలిశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ అడ్డు శివ పులిగిల్ల రవి చామర్తి రామారావు వడ్డేవుమెట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె జాంగిర్ పంజాల రామాంజనేయ గౌడ, హేరే కార్ శ్రీను, పిట్టల బాలరాజ్, ఈ రేపాక నరసింహ, పడిగేలా ప్రదీప్, పుట్ట గిరీష్ కుమార్ గౌడ్ గ్యాస్ చిన్న, మైలారం వెంకటేష్, సన్నీ నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

సమాచారహక్కు చట్టంపై నేడు సదస్సు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)పై శనివారం భువనగిరిలోని పెన్షనర్స్ భవనంలో ఉదయం 11 గంటలకు జరిగే సదస్సును విజయవంతం చేయాలని, సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాచార హక్కుచట్టం ప్రాధాన్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పారదర్శక పాలన జవాబుదారీ తనం ఆర్టీఐ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు, చీఫ్ రిటైర్డ్ ఇంజనీర్ ఎంఎ కరీం, హైకోర్టు అడ్వకేట్, ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ అధ్యక్షులు ఎంఎ ముజీబ్, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరనాథ్ గౌడ్, సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా.యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకవరం మోహనరావు, జిల్లా సమాచార హక్కు చట్టం సమన్వయ కమిటీ సభ్యులు కోడారి వెంకటేష్, దళిత ఐక్య వేదిక అధ్యక్షులు భట్టు రామచంద్రయ్య,పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్పంగా శివలింగం, హమీద్ పాషా, పోతుగంటి సంపత్, చింతకింది వెంకటేశ్వర్లు, బాబు తదితరులు హాజర్ కానున్నారన్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజల పక్షపాతి, సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు లోకసభకు పంపాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని గౌతమి ఎక్స్ ప్లోజ్ కార్మిక సంఘం, సీఐటీయూ అనుబంధ సంఘం కార్మికులకుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కొరకు పని చేసే ఏకైక వ్యక్తి ఎండి జాంగిర్ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను, కొత్త చట్టాలు తీసుకువచ్చి నిర్వీర్యం చేస్తుందని అన్నారు. కార్మికుల పక్షపాతి జాంగిర్ను గెలిపిస్తే, కార్మికుల హక్కులను కాపాడే విధంగా కార్మికులకు రక్షణగా ఉంటాడన్నారు. కార్మికుల హక్కుల సాధన కొరకు పని చేసే జాంగిర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో గౌతమి ఎక్స్ప్లోస్ కంపెనీ కార్మికులు ఆ యూనియన్ జనరల్ సెక్రెటరీ దూడ ల శ్రీధర్, నందా ఐలయ్య ,ఎండి రహీం, కృష్ణ, శ్రీనివాస్, వీరమల్లు, రాజు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్

బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తాటి రామచంద్రం స్మారకార్థం శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. చలివేంద్రాన్ని తాటి వెంకటేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఆర్గనైజర్ బోయ రామచందర్, మొగుదాల రమేశ్‌గౌడ్, కామిశెట్టి భాస్కర్, సందగల్ల సతీశ్, గుండు మల్లయ్యగౌడ్, చెరుకు లింగస్వామిగౌడ్, లందగిరి భీమయ్య, ఎస్‌కె.జానీబాబు, చామకూర రాజయ్య, ఆవుల యేసు, మలిగె మల్లేశ్, బొంగు రమేశ్, తిరుపతి రవీందర్, ఊదరి శ్రీను, తొర్పునూరి రవి, గోపి, రమేశ్, ఎజాజ్‌పాషా, కోడి కృష్ణ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజాపేట

ఇటీవల మలోతు లాలునాయక్ అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ తన వంతు సాయంగా యాభై కేజీల బియ్యం జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడవత్ రాంజీ నాయక్ చౌహన్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనిషి లాచ్చు నాయక్, ఎ. ఎం. సి డైరెక్టర్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మాన్య నాయక్. ఎస్. ఎస్. యు. ఐ జిల్ల కార్యదర్శి రవీందర్ చౌహన్, జిల్లా నాయకులు రమేష్ నాయక్, మండల నాయకులు జిల్యా నాయక్, దేవదాసు నాయక్, పత్తి నాయక్, గ్రామా యూత్ నవీన్ నాయక్ పాల్గొన్నారు.

శ్రీరామనవమి ఉత్సవం గోడపత్రిక విడుదల

నవతెలంగాణ-చౌటుప్పల్

పట్టణకేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీరామనవమి శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా గోడపత్రికలను మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షులు దాచేపల్లి ప్రకాశ్, దేవాలయకమిటీ చైర్మెన్ బొబ్బిళ్ల మురళి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, తూర్పాటి నర్సింహా, మొగుదాల రమేశ్‌గౌడ్, సుర్వి నర్సింహాగౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, బొబ్బిళ్ల శ్రీరాములు, బొడిగె బాలకృష్ణగౌడ్, కాసుల వెంకటేశం, దాచేపల్లి శ్రీనివాస్, మంచికంటి భాస్కర్‌గుప్త, నల్ల పర్వతాలుయాదవ్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, తాడూరి పరమేశ్, ఉప్పల కృష్ణ, జక్కర్తి శేఖర్, ఎరుకలి మల్లేశ్‌గౌడ్, ఉడుగు రమేశ్, చింతల తిరుమల్‌రెడ్డి, దాడి సురేందర్‌రెడ్డి, గడ్డం రఘుపతి, మునుకుంట్ల జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.



ప్రకటనలకే పరిమితమైన..
రాచకొండ అభివృద్ధి

- చిత్రనగరి నిర్మాణ హామీని మరిచిన గత పాలకులు
- ప్రచార ఆర్భాటాలే తప్ప చేసింది శూన్యం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల సరిహద్దు ప్రాంతమైన రాచకొండ గుట్టల్లో ప్రపంచస్థాయి చిత్ర నగరి, పారిశ్రామిక కారిడార్ నిర్మిస్తామని అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఇచ్చిన హామీ అమలుకు మాత్రం నోచుకోలేదు. 9 ఏండ్లు ఎదురు చూసినా ఈ ప్రాంత ప్రజల కళ్ళు కాయలు కాసాయే తప్ప కెసిఆర్ హామీ నెరవేరలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాచకొండ గుట్టలు ఫిలిం సిటీ, పారిశ్రామిక కారిడార్‌కు అనువైనవో.. కావో.. అని తెలుసుకునేందుకు అప్పటి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు 2014 డిసెంబర్ 15న రాష్ట్ర మంత్రులు గుంత కండ్ల జగదీశ్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, రెండు జిల్లాల కలెక్టర్ల తో కలిసి హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. మూడు పర్యాయాలు గుట్టల చుట్టూరా తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి మూడు గంటలకు పైనే గుట్టల్లోనే గడిపారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాచకొండ గుట్టలు అద్భుతమైన కొండలన్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి కేవలం 11నిమిషాల్లోనే రాచకొండకు వచ్చానన్నారు. రాష్ట్ర రాజధానికి అతి సమీపంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల్లో కొండలు విస్తరించి ఉన్నాయన్నారు. ఉన్నతాధికారులతో పూర్తిస్థాయిలో చర్చించారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని సాధనం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతలోపు 65వ జాతీయ రహదారిని కలుపుతూ రాచకొండ మీదగా ముచ్చర్ల వరకు నాలుగు లైన్లతో కూడిన మరో ఔటర్ రింగ్ రోడ్డును నిర్మిస్తానని చెప్పారు. అనంతరం రాచకొండలో ఫిలిం సిటీ, ఫ్యాబ్ సిటీ, పారిశ్రామిక, పర్యాటక వాడలు నిర్మిస్తామన్నారు. అనంతరం రామోజీ ఫిలిం సిటీని ముఖ్యమంత్రి సందర్శించారు. ఇంతలో ఏం జరిగిందో తెలియదు కానీ రాచకొండ అభివృద్ధి మాట సీఎం నోటా వినబడలేదు. బడ్జెట్లో సైతం రాచకొండ అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదు. రాచకొండలో మొత్తం 14,765.25 ఎకరాల భూమి ఉందని ఇందులో 2,217.20 ఎకరాల్లో పట్టా భూమి, 2,956.01 ఎకరాల ప్రభుత్వ భూమి, 8,945.09 ఎకరాలు అటవీ భూమి ఉన్నట్లు గుర్తించారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక విధానంలో భాగంగా 2015 జూన్ 12న హైదరాబాదులో నిర్వహించిన పారిశ్రామికవేత్తల సదస్సులో ముఖ్యమంత్రి రాచకొండ గుట్టలను పరిశీలించాలని పారిశ్రామికవేత్తలను కోరారు. స్పందించిన గ్రూప్ ఆఫ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సందర్శించారు. ప్రభుత్వం తమకు కావలసిన భూమి ఇస్తే పారిశ్రామిక వాడాలను నిర్మిస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని సీఎం ప్రకటించిన విషయం విధితమే నాటి నుండి నేటి వరకు పారిశ్రామిక వాడల ఊసే లేదని ఈ ప్రాంతాల్లో ప్రజలు విమర్శిస్తున్నారు. కొంతకాలం తర్వాత మరో అంశం ముందుకు తెచ్చారు. నాగార్జునసాగర్ నుండి హైదరాబాదుకు తాగునీళ్ల కోసం మూడు దశల్లో నిత్యం 270 మిలియన్ల నీటిని తరలిస్తున్నారనీ దీనికి అదనంగా పాలమూరు ఎత్తిపోతల పథకం నుండి తరలించనున్న మరో 10 టీఎంసీల నీటిని నిల్వ ఉంచేందుకుగాను రాచకొండ గుట్టల్లో రెండు రిజర్వాయర్లను నిర్మించి తద్వారా నీటిని హైదరాబాద్ కు తరలించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుందని 2015 ఆగస్టులో ప్రకటన చేశారు. అందుకు జలమండలి సభ్యులచే సర్వే చేయిస్తామని హామీ ఇచ్చారు. రాచకొండ అభివృద్ధి పేరా ప్రచార ఆర్భాటాలే తప్ప ఆచరణలో మాత్రం ఏ ఒక్కటి ముందుకు సాగడం లేదని ఈ ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు.



ఎర్రజెండా ముద్దుబిడ్డను గెలిపించండి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఎర్రజెండా ముద్దుబిడ్డ ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) చినకొండూరు గ్రామ కార్యదర్శి ఆదిమూలం నందీశ్వర్ అన్నారు. మండలపరిధిలోని చిన్నకొండూరు గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక ఎండి జహంగీర్‌ను భువనగిరి పార్లమెంటు ఎంపీగా గెలిపించాలని ఎలుకరాజు యాదగిరి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నించే భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ దేశాన్ని 10 సంవత్సరాలుగా ఏలుతున్న బీజేపీ మతోన్మాద ప్రభుత్వం ప్రభుత్వ రంగాలన్నిటిని నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ రంగాలు రైల్వే,బ్యాంకింగ్, ఎల్ఐసి రంగాలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టుతు, ప్రైవేటుపరం చేస్తూ దేశంలో నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెంచి పోషించిందని ఆదిమూల నందీశ్వర్ పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం విపరీతంగా ధరలు పెంచుతూ ప్రజలపై పెనుబారం మోపుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని లోకసభ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. అట్లాగే ప్రతినిత్యం సమస్యలపై పోరాడుతున్న ఎర్రజెండా ముద్దు బిడ్డ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జాంగీర్‌ని ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి చిన్న కొండూరు ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేష్ సీపీఐ(ఎం) పార్టీ నాయకులు ఎస్కే ఇబ్రహీం, జంగయ్య, తూర్పునూరి జంగయ్య, చీమకండ్ల శ్రీరాములు, బక్క యాదయ్య, చెక్క శీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

నవతెలంగాణ-బీబీనగర్

నియంతృత్వంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి నిరంతర ప్రజా సేవకుడు ప్రజా ఉద్యమ నాయకుడు అయిన ఎండి జాహింగిర్‌ని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా గెలిపించాలని అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బీబీనగర్ మండల పరిధిలోని జమిలాపేట గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలకులు ఏకపక్ష నియంత్రణ విధానాలను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ కు అధికారాన్ని కట్టబెట్టారని, కానీ కాంగ్రెస్ అధికారంలో వచ్చిన కొద్ది కాలంలోనే పాలనపై ప్రజల్లో నిరసన వ్యక్తం అవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితుల్లో తీవ్రమవుతున్న రైతాంగాన్ని ఆదుకునే చర్యలు లేవని విమర్శించారు. వాగ్దానాల అమలుపై చిత్తశుద్ధి లోపిస్తుందని అంతర్గత సమస్యలతో పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలు చేయకుంటే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడం జరిగి రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు, కావున వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మయ్య పొన్నగంటి నరసింహ, చినాల ఎట్టయ్య, బార్ల సుధాకర్ రెడ్డి, కడారి లక్ష్మమ్మ బండారు నరసింహ, పానుగంటి జంగయ్య దాస్, అశోకు, తదితరులు పాల్గొన్నారు.





నిరంతర ప్రజా సేవకున్ని గెలిపించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేద ప్రజల పెన్నిది, ప్రజల మనిషి, నిరంతర ప్రజాసేవకుడు, భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి, దూపటి వెంకటేష్ ప్రజలను కోరారు. శుక్రవారం ఆలేరు మండలం గోలనుకొండ గ్రామంలో ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు, వ్యవసాయ కూలీలకు అండగా నిలిచి సీపీఐఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలకు, ఉద్యమాలకు నాయకత్వం వహించి, వాటి పరిష్కారం కోసం పని చేసిన వ్యక్తి జహంగీర్ అని కొనియాడారు. గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు రాజకీయా జీవితంలో అనేక సవాళ్ళను ఎదుర్కొని నిజాయితీగా ప్రజా సమస్యలపై పోరాటాలు దినచర్యగా కొనసాగిస్తున్నారన్నారు. ఎండి.జహంగీర్‌ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సంగీ రాజు, బోడ హనుమంత్, చిట్యాల సుధాకర్, ఎల్లయ్య వెంకటేష్, లక్ష్మి , శంకరమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజలకిచ్చిన హామీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో దళితక్కుల పోరాట సమితి మండల సమావేశం యాదపాక కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. అర్హులైన పేదలకు ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టించి పేదల నాదుకోవాలని, పార్లమెంటు ఎన్నికలలో మతోమాదాన్ని బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. దళిత కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కొల్లూరు గ్రామంలో 13తేది పల్లెనిద్ర కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు ఆంజనేయులు, మాటరి జానమ్మ, జంగ సరళ, పోతు ప్రవీణ్, లక్ష్మి, నీలమ్మ, పల్లె శీను, కొరుటూరు శీను, జహంగీరు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో ఈనెల 23న జరగబోయే కురుమలకు ఇలవేల్పైన శ్రీ బీరప్ప కళ్యాణం మహోత్సవం ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు శుక్రవారం నక్కిర్త కనకరాజు, పల్లె సంతోష్ గౌడ్, తుంగ బాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూది వెంకటపురంలో జరగబోయే బీరప్ప కళ్యాణ మహొత్సవంకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారన్నారు.



ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చు



నవతెలంగాణ-చిలుకూరు

ప్రతిభ ఉంటే విద్యార్థులు ఏదైనా సాధించవచ్చని మిట్స్ కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ మధిర ప్రీతి రెడ్డి వైస్ చైర్మెన్ మధిర గౌతమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మిట్స్ కళాశాల విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ గత సంవత్సరంకళాశాలలో చదివిన 25 మంది విద్యార్థులకు వివిధ రకాలైన ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలైన 3జి సెల్ ఫైన్ ఎలక్ట్రానిక్ ఆర్ అండ్ జి సైనెట్ కాపర్ సేడ్ సిస్టం టీంఎఫ్ వన్ కంపెనీలలో సంవత్సరానికి 10 లక్షల పారితోషికంతో ఉద్యోగం రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేది విద్యార్థులు నిరూపించారన్నారు. రాబోవు రోజులలో కళాశాల నుంచి మరింత మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపిక కావాలని కోరారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నర్సిరెడ్డి వివిధ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మూడు రోజులపాటూ నీటికి అంతరాయం

నవతెలంగాణ కోదాడరూరల్

మున్సిపాలిటీలోని పలు వార్డులలో మూడు రోజులపాటు అంతరాయం కలుగుతుంది అని ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమాదేవి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేయు గ్రిడ్ మెయిన్ పైపు లైను గరిడేపల్లి వద్ద రిపేరు వచ్చినందున తేది: 13.04.2024 నుండి తేదిః 15.04.2024 వరకు పట్టణంలోని కొన్ని ప్రాంతములకు నీటి సరఫరా చేయుట జరుగుటలేదు. కావున, ప్రజలు ఇట్టి విషయమును గమనించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొనగలరని తెలియజేశారు. మున్సిపాలిటీలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనది అని హెల్ప్ డెస్క్ కు ఫోన్ చేసినచో మీ ప్రాంతమునకు మంచినీటి సరఫరా ట్యాంకర్ ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు హెల్ప్ డెస్క్ చరవాణి నెంబర్లు రాజు రెడ్డి 8374454641, రంగాచారి 7013318565, హనుమంతరావు 9666 164 973 మంచినీటి సరఫరా లేని ప్రాంతం వారు ఈ నెంబర్లకు సంప్రదించగలరు అని కోరారు.



ప్రజల హక్కుల కోసం పోరాడే జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి

నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి యండి.జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం నిర్వహించిన అనంతరం జహంగీర్‌ని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మహోత్సవ తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని ఉనికి పుచ్చుకున్న సీపీఐ(ఎం) దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నదన్నారు. పేదలు కష్టజీవుల తరపున నీతితో నిజాయితీతో పోరాడుతూ ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి సీపీఐ(ఎం) నిరంతరం ఉద్యమిస్తుందని నర్సింహ తెలియజేశారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి పార్టీలన్నీ ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నాయని విమర్శించారు. మరోవైపు అంబానీ అదానీలకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూనే మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ బీజేపీ ప్రజల మధ్యన చిచ్చు పెడుతుందని ఓట్లు రాబట్టుకునే పన్నాగం బీజేపీ పన్నుతుందని విమర్శించారు. ఈనెల 19న భువనగిరి జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) పార్లమెంటు అభ్యర్థి ఎండి. జహంగీర్ నామినేషన్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు వేలాదిగాపాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండా అశోక్, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, సభ్యులు కాసారం మల్లయ్య, కొండా హైమావతి, కూకుట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు.



14న భీమ్ యాత్రను విజయవంతం చేయండి

- మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్ విడుదలలో నాయకుల పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో 14న నిర్వహించబోయే భీమ్‌యాత్రను విజయవంతం చెయ్యాలని భువనగిరి పట్టణం హౌసింగ్‌బోర్డ్, బహర్‌పేట్, సింగన్నగూడెం కాలనీలలో మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్‌ను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రమోద్ కుమార్ విడుదల చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరికి అంబేద్కర్ జీవిత చరిత్ర తెలుసుకోవాలి ప్రతి ఒక్కరి ఇంట్లో భారత రాజ్యాంగం పుస్తకం ఉండాలి చదవాలన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశగా మనమంతా పోరాటం చేయాల్సి అవసరం ఉందని అన్నారు. అలాగే ఏప్రిల్ 5 నుండి 14 వ తేదీ వరకు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే మహనీయుల జయంతి కార్యక్రమలను విజయవంతం చేసి ఈ నెల 14న జరుగుతున్న భీమ్ యాత్ర లో ప్రతి ఒక్కరు పాల్గొని మన శక్తి ప్రదర్శన చెయ్యాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలి అన్నారు. ఈకార్యక్రమంలో దొనకొండ రాములు ఈరపాక నరసింహ, ఎండి ఇమ్రాన్ సిరిపంగ శివలింగం ఇటుకల దేవేందర్ నిలుగొండ శివశంకర్ బర్రె ప్రమీల బుగ్గ జయ కర్తల శ్రీనివాస్ బాణోత్ భాస్కర్ నాయక్ బాసాని మహేందర్ చింతల శివ కోళ్ల కృష్ణ నరసింహ సంపత్ సందీప్ వెంకటేష్ పాల్గొన్నారు.



ప్రమీల మృతి బాధాకరం

- శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-పాలకీడు

సూర్యాపేట జిల్లా పౌర స్పందన వేదిక జిల్లా కార్యదర్శి గుండా బిక్షపతి సతీమణి ప్రమీల మృతి బాధాకరమని, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం పాలకీడు మండలంలోని ఆమె స్వగ్రామం హనుమయ్య గూడెం గ్రామానికి వచ్చి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భర్త బిక్షపతిని ఓదార్చి ధైర్యం చెప్పారు. బిక్షపతి ఉద్యోగంలో ఉండగా యుటిఎఫ్‌లో, విశ్రాంత ఉపాధ్యాయుడిగా ఉంటూ, పౌరస్పందన వేదికలో బిక్షపతి సురుకైన పాత్ర పోషించడానికి, ఆమె సహాయ సహకారాలు మరువలేనివి అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, సజ్జాపురం మాజీ సర్పంచ్ గుర్రం ధన మూర్తి, మండల విద్యాధికారి శత్రు నాయక్, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాస్, ఆ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస చారి, రామానుజం, నవీన్ కుమార్, ఎల్వి శేఖర్, శ్రీనివాసరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు సీతారాములు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)ను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్



ప్రజల పక్షాన నిరంతరం పోరాడే భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను పార్లమెంట్ పంపాలని, ప్రజలకు అండగా ప్రజల గొంతుక పార్లమెంట్లో వినిపిస్తుందని ఆయన చెప్పారు. బీజేపీ మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటున్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఈ దేశానికి చేసిందేమీలేదన్నారు. పదేండ్లుగా ఏలుతున్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రవేట్ పరం చేస్తూ నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెంచి పోషించిందిన్నారు. ప్రజలపై పెనుమారం మోపుతున్న ఈ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్సు అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలో పాలనపై ప్రజల్లో నిరసనలు వ్యక్తం అవుతున్నాయని, కరువు పరిస్థితులు తీవ్రమవుతున్న రైతాంగాన్ని ఆదుకునే చర్యలు లేవన్నారు.వాగ్దానాల అమలుపై చిత్తశుద్ధి లోపించిన కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమస్యలతో పాలన లో తడబడుతుదన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు. గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల నాయకులు మురారి మొహన్, చిలుముల రామస్వామి,జాల రమేష్, గడగోజు రవీంద్రాచారి, కట్ట బక్కయ్య, ఉట్కూ రి యాదయ్య, కొండూరి సత్తయ్య. ఉట్కూరి శ్రీనివాస్, కర్నాటి రాములు, కన్నెబోయిన సైదులు, చిలుకూరు సైదులు, గద్దపాటి ఇస్తారి, ఆగయ్య,నరహరి పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట

భువనగిరి సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటి సభ్యుడు గన్నెబోయిన విజయ భాస్కర్, వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాయితీగా ప్రజలకు సేవ చేసే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండీ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. చిన్న నాటి నుండి ప్రజా పోరాటాలే ఎజండాగా ఈ ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాలకు సారథ్యం వహించి, తన జీవితం పేదలకు అంకితమిచ్చిన జహంగీర్‌ను ఆదరించాలన్నారు. డబ్బు సంచులతో కార్పోరేటు, వ్యాపారులు ఎన్నికల్లో గెలవడం కోసం బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల రూపంలో వస్తున్నారని జాగ్రత్తగా వ్యవహరించాలని వారు సూచించారు. అభ్యర్థుల్లో నికార్సుగా ప్రజా సేవ చెస్తున్న వ్యక్తి జహంగీర్ అని పార్లమెంటుకు పంపి ప్రజా వాణిని వినిపించేలా చేయాలన్నారు. చట్టసభల్లో అందరూ ధనవంతులు, వ్యాపారవేత్తలు, కార్పొరేట్ శక్తులే ఉంటున్నాయని, వీరు వారి ఇలాంటి ధనవంతుల కోసమే పని చేస్తారని, పేదలు, కార్మికులు, కర్షకుల కోసం మాట్లాడే నాయకులు కావాలని, అదే మన జహంగీర్ అని వారు తెలిపారు. పార్లమెంటులో కొట్లాడి వాదించి ఉపాధి హామీ పథకాని తెచ్చుల చేసింది. సీపీఐ(ఎం) పార్టీననీ వారన్నారు. రాజకీయాలకు అతీతంగా అధిక సంఖ్యలో ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ నాయకులు ఎళ్ళ అనుగ్రారెడ్డి, వల్లమల్ల నర్సింహ్మా, బుట్టి యాదయ్య, పోచబోయిన నర్సింహ్మా చంద్రమౌళి, చెన్నబోయిన సత్యం, మహేష్, భరత్, జంగులు, సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యమ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ నేడు మధ్యాహ్నం 2గంటలకు స్థానిక ప్రకాష్ గార్డెన్లో నిర్వహించనున్న బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు, గుడకండ్ల జగదీశ్‌రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, మాజీ ఏఎంసీ చైర్మెన్ గడ్డమీద రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, వార్డు కౌన్సిలర్ రాయపురం నరసింహులు , నాయకులు గుంటి మధుసూదన్ రెడ్డి , జల్లి నరసింహులు, ఆడేపు బాలస్వామి, పంతం కృష్ణ, బందల విష్ణుమూర్తి , సిరిగిరి విద్యాసాగర్, జుకంటి ఉప్పలయ్య, బింగి రవి, పత్తి వెంకటేష్, జింకల రామకృష్ణ, దయ్యాల సంపత్, పూల శ్రావణ్, జింకల భరత్ ,జూకంటి వెంకటేష్, పయజ్ తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట: నేడు (శనివారం) ఆలేరులోని ప్రకాష్ గార్డెన్‌లో జరిగే భువనగిరి పార్లమెంటు సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి శుక్రవారం పిలుపునిచ్చారు. పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపునకు, బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసీసీబీ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా రానున్నట్లు తెలిపారు. మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమావేశమును విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు కష్టాలు



- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ హయాంలోనే ప్రజల కష్టాలు మరింత పెరిగాయని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు, వైస్సార్ హయాంలోనూ జలదోపిడీ జరుగుతున్నా నోరు మూసుకున్నారన్నారు. ఆరోగ్యం బాగాలేకున్నా రైతుల కోసం తిరుగుతున్న పోరాటయోధుడు కెసిఆర్ అని కితాబిచ్చారు. జేబులో కత్తెర పెట్టుకునే వాడు జేబు దొంగే అని మంది లాగులు ఊడగొట్టి ఏమి చూస్తావని సీఎం రేవంత్ రెడ్డిని ఎద్దేవా చేశారు. సీఎం అయింది దీని కోసమేనా అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ లేకుండా చేయడం నీవల్ల కాదని ఇద్దరు సీఎంలను మడత పెట్టి కొట్టిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. తమ హయాంలో 24 గంటలు కోత లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను ఇచ్చామని కానీ నేడు జనరేటర్ కొనడానికి రైతులు బారులు తీరాల్సి వస్తుందన్నారు. ఎన్నికల్లో420 హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. డిసెంబర్ 9 నుంచి ఇస్తానన్న ఆరు గ్యారంటీ లు రైతుబంధు 15 వేలు,అన్ని పంటలకు ఇస్తాన్నన రూ.500/- బోనస్ ఎటు పోయే అని ప్రశ్నించారు.కాంగ్రెస్ హామీలు అడిగితే కెసిఆర్ నూ బొంద పెట్టాలని,రుణమాఫీ అడిగితే.. బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మాట ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ ఎప్పుడైనా చేయగలిగిందే చెప్పాడని చెప్పిందే అమలు చేసి చూపించాడన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమ కేసులు పెడుతున్నారని పోలీసులను అడ్డం పెట్టుకునే పాలన చేసే అక్రమ కేసులు పెట్టే మీరు రండలని దుయ్యబట్టారు.కెసిఆర్ పాలన లో ప్రజలకు అవసరం అయినా పథకాలు ఇచ్చే ప్రయత్నం జరిగిందన్నారు. బిఆరెస్ కార్యకర్తలనూ వేదిస్తే ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలనూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రజల కష్టాలు మరింత పెరిగాయని వీటినే ప్రజల్లోకి విసతృతంగా తీసుకెళ్లాలన్నారు. గుజరాత్ మోడల్ పాలన అంటే దుర్మార్గలే అన్నారు. నల్గొండ పార్లమెంటు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

అయిలీ సత్తయ్యకు పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సీపీఐ సీనియర్ జిల్లా నాయకులు ఆయిలి సత్తయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా పట్టణంలోని తమ గృహంలో విశ్రాంతి తీసుకుంటూ ఉండగా శుక్రవారం సీపీఐ ఆలేరు మండల నాయకులు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, మాటూరి జానమ్మ, సరళ, బోడ్డ ఆంజనేయులు మండల, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిద్రమత్తులో అధికారులు..!

- పెయింట్ వేశారు.. సూచిక బోర్డులు మరిచారు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- రోజులు గడుస్తున్నా కన్నెత్తిచూడని అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల కొత్త బస్టాండ్ లో సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.వివిధ ప్రాంతాల నుండి ప్రయాణికులు వారి వారి పనుల నిమిత్తం రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు.కాగా కొత్త బస్టాండ్ ప్రాంతంలో పెయింట్ వేసే క్రమంలో సూచిక బోర్డులు కనుమరుగయ్యాయి. పెయింట్ పూర్తి చేసి రోజులు గడుస్తున్న ఇంతవరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వివిధ ప్రాంతాల నుండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఏ బస్సు ఏ ప్లాట్ఫారం వద్ద ఆగుతుందో తెలియని అయోమయం పరిస్థితి నెలకొందని ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యానికి కారణం అవుతున్న అధికారులపై ప్రయాణికులు ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. తాత్కాలికంగానే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర విడాలని ప్రయాణికులు ప్రజలు అధికారులకు సలహాలు సూచనలు ఇస్తున్నారు.



ప్రయాణికుల ఆవేదన..

కనీస సూచిక బోర్డులు లేకపోవడంతో ఏ బస్సు ఎక్కడ ఆగుతుందో తెలియడం లేదని.. ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ఏర్పాటుచేసిన అధికారుల అలసత్వంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మహిళా ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నేడు (13వ తేదీన) జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, మండల అధ్యక్ష, కార్యదర్శి కందుల నాగరాజు, కాసుల నరేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం బస్టాండ్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగవ మహాసభలు చారిత్రాత్మక వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరి పోసిన ఆంధ్ర మహాసభకు కేంద్రమైన భువనగిరి పట్టణ కేంద్రంలో ఏప్రిల్ 12,13వ తేదీలలో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ విద్యార్థుల సమస్యలపై సమరశీల పారాటాలు నడుపుతున్న 200 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొంటున్నారని వివరించారు. విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లపై చర్చించి భవిష్యత్తులో చేపట్టబోయే పోరాటాల కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశం వెన్నెల కళాశాల ఆడిటోరియం భువనగిరి లో ఉంటుందని, మహాసభల జయప్రదానికై విద్యావేత్తలు, విద్యా శ్రేయోభిలాషులు ప్రజాస్వామిక వాదులు అందరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కామిని ప్రణయ్, సహాయ కార్యదర్శి కంతి విక్రం, సభ్యులు కంతి రాజు, ప్రదీప్, బన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కంఠమహేశ్వర ఆలయంలో విఘ్నేశ్వర హోమం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర సూరమాంబ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలలో భాగంగా రెండవరోజు విఘ్నేశ్వర హోమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఇరువంటి రామయ్య, సత్యనారాయణ, వెంకటరమణ లచే మాలధరించిన స్వాములు భక్తిశ్రద్ధలతో దేవాలయంలో పూజలు జరిపారు. నేడు ఆలయ నిర్మాణ కర్తలు తెలిపిన వివరాల ప్రకారం గణపతి, కౌండిన్య మహర్షి, మైసమ్మ రేణుక ఎల్లమ్మ, పోతురాజుల విగ్రహాల ప్రతిష్ట, మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపినారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మేకపోతుల జానయ్య, వైస్ చైర్మన్ అవిరేసి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు గ్రామ ప్రజలను, గౌడ కులస్తులను కోరినారు. ఈ కార్యక్రమంలో పొట్లపహాడ్ గ్రామ పెద్ద గౌడ్ రామదాస్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, దేవాలయ వైస్ చైర్మన్ నవీన్, కోశాధికారులు సైదులు, ఎల్ఐసి సైదులు, కృష్ణ, స్వాములు పాల్గొన్నారు.

రోడ్డు చిన్నగా.. బండ్లు పెద్దగా



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని చీకటిమామిడి నుండి మర్యాల గ్రామం వరకు ఉన్నటువంటి రోడ్డు పరిస్థితి మరి దారుణంగా మారింది. చిన్న రోడ్లపై అధిక లోడుతో ఉన్న లారీలు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ఇలాగైతే ప్రమాదాలు జరగవా ? అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అసలే రోడ్డు దుస్థితి అధ్వానంగా తయారయ్యింది. ఇంకా ఈ రోడ్డుపై అధిక లోడుతూ ఉన్న లారీలు వెళ్తుడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని పలువురు స్థానికులు వాపోతున్నారు. చుట్టుపక్కల ఇటుక బట్టీలు ఉండడంతో అధికలోడున్న ఉన్న పొట్టు లారీలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి, అవి వెళ్లే సమయంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసే వాహనదారులకు కళ్ళల్లో దూళి పడి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని వాహనపుదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై అధిక రోడ్డుతో ఉన్న లారీలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నగదు స్వాధీనం

నవ తెలంగాణ - చిట్యాల టౌన్

ఎన్నికల నియమావళిలో భాగంగా శుక్రవారం మండలంలోని వట్టిమర్తి స్టేజి వద్ద పోలీసులు జరిపిన తనిఖీలలో వివిధ వ్యక్తుల నుండి సరైన ఆధారాలు లేనందువల్ల 68 వేల రూపాయలు సీజ్ చేశారు. సీజ్ చేసిన డబ్బులను నలగొండ ట్రెజరీ ఆఫీస్‌కు పంపినట్లు చిట్యాల ఎస్ఐ డి .సైదా బాబా తెలిపారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఏప్రిల్ 13. 2024 | www.navatelangana.com

లక్ష్మమ్మ కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని ధర్మపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు గుండు చిన్న వెంకన్న తల్లి గుండు లక్ష్మమ్మ ఇటీవల మరణించగా ఆమె చిత్రపటానికి మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-బొమ్మలరామారం



మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం హాజీపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా శిబిరం వైద్య ప్రారంభించారు. ఈ క్యాంపులో భాగంగా బిపి, షుగర్ పరీక్షలు పాటు చెవి ,ముక్కు, గొంతు, కిడ్నీ , చర్మ సమస్య, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి మెడిసిట్ ఆస్పత్రిలో తీసుకెళ్లి ఉచిత ఆపరేషన్లు చేయడంతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉప సర్పంచ్ చీర బాలరాజ్, సింగల్ విండో డైరెక్టర్ పక్కీర్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామస్తులు డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు

- అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పలు సూచనలు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవలని జిల్లా ఎన్నికల అధికారి, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ హనుమంత్ కే జెండగే అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భువనగిరి, ఆలేరు, జనగాం, తుంగతుర్తి, నకేరేకల్, మునుగోడు, ఇబ్రహీంపట్నం (7) అసెంబ్లీ సెగ్మెంట్ల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో ఆయన సమావేశమై భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సంబంధించి ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. ఈనెల 18 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్నందున జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాట్లు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన అప్డేటెడ్ ఓటర్ జాబితాలతో హెల్ప్‌డెస్క్‌లో సిద్ధంగా ఉండాలని, ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాలలో కూడా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, అప్డేటెడ్ ఓటరు జాబితాలతో వివరాలు అందించాలని తెలిపారు. నామినేషన్ కు సంబంధించిన అన్ని ఫారంలపై హెల్ప్ డెస్క్ లో అభ్యర్థులకు సహాయం అందించాలని, పోటీచేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటుహక్కు ఉన్నది లేనిది చూడడం, నామినేషన్ పత్రాల పూరింపు, జతచేయు పత్రాలపై అవగాహన కల్పించాలన్నారు. స్టాటిస్టికల్ సర్వీవల్ టీములకు కావలసిన వసతులను కల్పించాలని, టీములు నిర్వహించే రిజిస్టర్లు సరిగా మెయింటైన్ చేసేలా పర్యవేక్షించాలని, చెక్ పోస్ట్ లను తరచూ పరిశీలిస్తుండాలని, టీముల షిఫ్ట్ వారి డ్యూటీలను తనిఖీ చేయాలని, సిబ్బందికి ఐడి కార్డులు ఉండాలని సూచించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తరచూ అన్ని టీములతో సమావేశమై ఎప్పటికప్పుడు పనితీరు పరిశీలిస్తుండాలన్నారు. ఈవీఎం యంత్రాల కోసం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసుకోవాలని, ఫైర్ ప్రూఫ్ తదితర భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకు కావాల్సిన శిక్షణ, అవగాహన అందించాలని తెలిపారు. వాహనాలు, వీడియో గ్రాఫర్స్, వాలంటీర్లను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు సంబంధించి వెబ్ కాస్టింగ్ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాలని, పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయం కల్పించాలని తెలిపారు. అత్యవసర విభాగాల సిబ్బందికి పోస్టల్ బాలట్, 85 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజన్లు, దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ సౌకర్యం నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. హెూమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి ముందుగానే ఏ రోజు ఏ సమయానికి వస్తున్నది తెలుపాలని, నిబంధనల ప్రకారం హు ఓటింగ్ నిర్వహించాలని, ఓటు గోప్యత చాలా ముఖ్యమని, అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ను వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జనగాం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పింకేశ్ కుమార్, జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి. బెన్ షాలోమ్, భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్.డి.ఓ. అమరేందర్, ఆలేరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, మునుగోడు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.సుబ్రహ్మణ్యం, నకిరేకల్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచందర్, తుంగతుర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి.ఎస్. లత, జనగాం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.కొమరయ్య, ఇబ్రహింపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.అనంతరెడ్డి, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, తహసీల్దారులు పాల్గొన్నారు.



దేశ వినాశక బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వినాశక బీజేపీని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల్ని ఓడించి నిరంతరం ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని పంతంగి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశం అంతటి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకవైపు మతోన్మాద విధానాలు, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి, ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారాలు వేస్తున్న బీజేపీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ తీవ్రమైన కరువుతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, కాంగ్రెస్ కూడా ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై, పరిశ్రమల కాలుష్యంపై, మూసి జల కాలుష్యంపై, ధరల పెరుగుదలపై అనేక పోరాటాలు నడుపుతున్న సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ గారికి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు కేసరి నర్సిరెడ్డి,చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య,భీమిడి ప్రభాకర్,సుక్క ముత్తమ్మ, బోయ నరసింహ,నందగిరి వసంత, బద్దం అంజయ్య, కందాల రవీందర్ రెడ్డి,చీరిక అలివేలు,బోయ బల్ నరసింహ, గుడ్డేటి నరసింహ, రొడ్డ యాదయ్య, కడగంచి రాజేష్, రత్నం శ్రీకాంత్, సిద్ధగోని శ్రీకాంత్, రోడ్డ భగత్ సింగ్, నక్క లింగస్వామి, నేరడి మహేష్, బర్రె రాజ్ పెరియర్, నక్క నాగరాజ్, బోయ పృథ్వీరాజ్, మీసాల లింగయ్య, బోయ మానస, సుక్క రమేష్, గుడ్డేటి సుజిత్, సుక్క శ్రీకాంత్, రత్నం చంద్రయ్య, బందర్ సురేష్, నేరడి లింగయ్య, ఆనంద్ బోయ, నాగేష్ బోయ, అరుణ రత్నం, పద్మ అంతటి, గుడ్డేటి అంజమ్మ పాల్గొన్నారు.



వేముల నాగయ్య ఆశయ సాధనకు పోరాడుదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

చిన్ననాటి నుండే ఉద్యమాలకు ఆకర్షితులై తెలంగాణ సాయుధ పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య, కోయ అనంతరెడ్డి, చిలక రాజు మారయ్య అడుగుజాడల్లో నడిచి ప్రజల కోసం నిరంతరం నిలబడిన వ్యక్తి ఆదర్శ నాయకుడు వేముల నాగయ్య అని వారి ఆశయ సాధన కోసం పోరాడుదామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. శుక్రవారం కనగల్లు మండలకేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వేముల నాగయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ భూమి ,భుక్తి ,విముక్తి కోసం జరిగిన పోరాటంలో బంచరాయి పోరం బోకు భూముల పంపిణీలో నాగయ్య కృషి మరువలేనిది అన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంపు కోసంగ్రామ గ్రామాన తిరిగి ప్రజలను సమీకరించి కూలి రేట్ల ఉద్యమాన్ని ముందుకు నడిపారని తెలిపారు. గీతా కార్మికుల హక్కుల సాధన కోసం గీత కార్మిక సంఘంలో పనిచేశాడని తెలిపారు. ఎస్ఎల్బీసీ నీటి కోసం జరిగిన పోరాటంలో కనగల్లు మండల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలలోకి ఎడ్ల బండ్లు రాస్తారోకోల ద్వారా ప్రయత్నించి కనగల్లు సస్యశ్యామలం కావడానికి వేముల నాగయ్య కృషి మరువలేనిదని అన్నారు. నాగయ్య ఆశయ సాధన కోసం పోరాడటం అంటే నేడు పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి, ఎండి అక్రమ్, నెలగొంద రాసి లింగయ్య ,ఎండి సుల్తానా, వేముల సాయమ్మ, వేముల పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ సదస్సును విజయవంతం చేయాలి

- సమన్వయ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరి



సమాచార హక్కు చట్టంపై భువనగిరిలోని రిటైర్ ఎంప్లాయిస్ భవన్ లో శనివారం ఉదయం 11గంటలకు జరిగే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సమాచార హక్కు చట్టం సమన్వయ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ కోరారు. శుక్రవారం ఆయన భువనగిరిలో మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాచార హక్కుచట్టం ప్రాధాన్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం ఆర్టీఐ తోనే సాధ్యమన్నారు. అవినీతి రహిత సమాజం కోసం సమాచార హక్కు చట్టంను ఉపయోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో సభాధ్యక్షులుగా సమాచార హక్కు వికాసం సమితి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ఖుర్షీద్ పాషా, ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎం. ఏ.కరీం (హైకోర్టు అడ్వకేట్) , విశిష్ట అతిథులుగా ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ అధ్యక్షులు ఎం ఎ. ముజీబ్, ఆత్మీయ అతిథులుగా భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరనాథ్ గౌడ్, సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా.యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రజాప్రతి నిధుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకవరం మోహనరావు, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు భట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, హమీద్ పాషా, పోతుగంటి సంపత్ కుమార్, చింతకింది వెంకటేశ్వర్లు, బాబు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆర్టీఐ ఆక్టివిటీ లు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే
రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు

- నియోజకవర్గంలో విద్యా వైద్య రవాణా రంగాల పూర్తిస్థాయి అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-తుంగతుర్తి



పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు . గడచిన దశాబ్ద కాలంగా తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా భ్రష్టు పట్టిందని రోడ్లు అధ్వాన అధ్వాన స్థితికి చేరుకున్నాయని విద్య వైద్య రంగాలు కుంటుపడ్డాయని అన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి కాంక్షతో కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో తనను 50000 మెజార్టీ కి పైగా ఓట్లతో గెలిపించారని అందుకు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది మాసాల్లోనే సుమారు 150 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయించారని,365 జాతీయ రహదారి నుండి తుంగతుర్తి మీదుగా రావులపల్లి వరకు 16 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు .తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేయించి భూమి పూజ చేసి పనులు ప్రారంభించామన్నారు .అలాగే తిమ్మాపురం కోడూరు కొమ్మల మీదుగా నూతనకల్ వరకు 33 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయ సహకారాలతో రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నామన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. ఈనెల 14న తిరుమలగిరిలో జరిగే కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి సుమారు 6 నుండి 7000 మంది కార్యకర్తలు హాజరు కానున్నారని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అలాగే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిలు హాజరవుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు .ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి రాజయ్య తిరుమలగిరి మోత్కూరు మున్సిపల్ చైర్మన్ లు ,అలాగే వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 323 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-భువనగిరి



జిల్లాలో 323 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపట్టినట్లు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షా లోమ్ తెలిపారు. శనివారం ఆయన యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను వివరిస్తూ...85 ఐకేపి కేంద్రాలు, 225 పాక్స్ కేంద్రాలు, 13 ఎఫ్‌పిఓల ద్వారా కొనుగోళ్లు చేయడం జరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 32 కేంద్రాల ద్వారా 168 మంది రైతుల నుండి 29 కోట్ల విలువ చేసే 1330 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్లు ఉన్నాయని, రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కేంద్రాలకు తేవాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో రవాణా చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కొనుగోలు అనంతరం రైతుల ఖాతాలలో సకాలంలో డబ్బులు జమ చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలం నుండి బీఆర్ఎస్, ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిడిరాంరెడ్డి, చౌదర్ పల్లి గ్రామ శాఖ, మండలం యాదవ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ యాదవ్, శుక్రవారం యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరారు. వీరితో పాటు హాజీపూర్, చౌదరిపల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం బీర్ల ఐలయ్య మాట్లాడారు. గెలిచిన వంద రోజుల్లోనే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్‌లోకి చేరుతున్నారన్నారు.

గుండెపోటుతో లైన్ మెన్ సోమాచారీ మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యుత్ శాఖ టౌన్ వన్ సెక్షన్లో ఈదులగూడెంలో ఉద్యోగం చేయుచున్న కాతోజు సోమచారి లైన్ మెన్ గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మృతదేహానికి ఆ శాఖ ఏడి రవి కుమార్, రవీందర్ రెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమాచారి 1104 యూనియన్ డివిజన్ కార్యదర్శి, నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఉన్నారు. సోమాచారి కార్మిక పక్షాన ఎనలేని సేవలు అందించారు. కార్మిక నాయకుడిగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. అయినా ధైర్యంగా యూనియన్ కార్మికుల కోసం పోరాటం చేశారు. సోమాచారి కళ్ళను మిర్యాలగూడ డైమండ్ నేత్రనిది దానం చేశారు. పరామర్శించిన వారిలో ఎతలు వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, బాలు, అమర్ సింగ్, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, బచ్చు రామచందర్, సీతారాములు, రాచకొండ వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, శ్రీరాములు, శ్రీధర్, సేనా రెడ్డి, సతీష్, సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావులు ఉన్నారు.

ఆగమవుతున్న పంచాయతీ పాలన!

- సతమతమవుతున్న ప్రత్యేక అధికారులు
- గ్రామ పాలనతో సంబంధం లేని శాఖల అధికారులు
- సవాల్‌గా మారిన నీటి ఎద్దడి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



గ్రామ పంచాయతీల పాలకవర్గల పదవి కాలం రెండు నెలల క్రితం ముగియగా ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. జిల్లాలో 23 మండలలో మొత్తం 475 గ్రామ పంచాయతీలుండగా మండలానికి పదిమంది గెజిటెడ్ అధికారులను చొప్పున ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు కేటాయించారు. ఈ అధికారులందరూ కూడా వివిధ ప్రభుత్వ శాఖల్లో కీలకమైన అధికారులే. దీంతో అటు మాతృ శాఖకు ఇటు పంచాయతీల విధులు నిర్వర్తిస్తూ సమన్యాయం చేయాల్సి ఉంటుంది. కానీ శాఖ పరమైన పనులతో ఒత్తిడిని ఎదుర్కొంటున్న వీరికి పంచాయతీల అదనపు బాధ్యతలు అప్పగించడంపై ఒత్తిడికి గురవుతున్నారు. చాలామంది ప్రత్యేక అధికారులు మండలంలో ఇన్చార్జిగానే ఉన్నారు. వీరుకి కేటాయించిన మండలలో వారి బాధ్యత నెరవేర్చి తిరిగి శాఖపరమైన బాధ్యతలు చేపడుతూ, పంచాయతీ అధికారుల బాధ్యత సైతం నెరవేర్చాల్సి ఉంటుంది. ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు వరకు పంచాయతీల బాధ్యతలు అప్పజెప్పారు. ఇన్ని శాఖ పరమైన పనులను వారికి అప్పజెప్పడంతో పంచాయతీలలో సరైన పాలన జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చాలా మండలలోని ఉపాధి హామీ పనులలో నిర్లక్ష్యం కనిపిస్తుంది. అలాగే మొక్కల పెంపకంలో కూడా అశ్రద్ధ,నీటి ఎద్దడి సైతం ఉంది. గ్రామపంచాయతీ కార్యదర్శులు కూడా సమయపాలనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గ్రామపంచాయతీల్లో ఉదయం ప్రజలకు అందుబాటులో ఉండవలసిన అధికారులు కూడా సమయానికి ఉండకపోవడంతో నానా తిప్పలు పడుతున్నారు. మండల కార్యాలయంలో ప్రజలు ఏదైనా అవసరం ఉండి అధికారుల దగ్గరికి వెళ్తే వారు ప్రత్యేక అధికారుల బాధ్యతపరంగా వేరే వేరే గ్రామాలకు వెళ్తున్నారు. దీనివలన ప్రజలకు వారి పనులు కాకపోవడం వలన రోజులకొద్దీ మండలం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రభుత్వం అయినా మండలానికి ఇన్చార్జి అధికారులను మార్చి వారి ప్లేస్ లో పర్మినెంట్ అధికారులను నియమిస్తుందో లేదో వేచి చూడాల్సిందేనని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వికలాంగులకు ఉచిత దర్శన సౌకర్యం కల్పించాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ విజ్ఞప్తి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని స్వర్ణగిరి దేవాలయంలో వికలాంగులకు ఉచిత దర్శనం కల్పించాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులను కోరారు. దేవాలయం ఆఫీస్ వద్ద వికలాంగుల కోసం వీల్ చైల్డ్ ఏర్పాటు చేశారు. గుడి లోపలికి పోవడానికి ర్యాంప్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయలేదు అందువల్ల వీల్ చైర్లు ఉపయోగించుకొని వికలాంగులు గుడి లోపలికి పోలేకపోతున్నారని ఆయన అన్నారు. స్వర్ణ గిరి దేవాలయంలో వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకునే యాజమాన్యం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత జిల్లా నాయకులు మురళి నాయక్ పాల్గొన్నారు.